ఇంటి దొంగలు

ఏ. వీ. మోహన్రావ్

గది తలుపు త్రోసుకొని లోనికొచ్చాడు వాసు.

మంచానికి అడ్డంగా లుంగ చుట్టుకుని పడుకున్న రోజాను చూసి నవ్వుకున్నాడు. ఆమె చీర నడుంపైకి పోయింది. గాలి కోసం జాకెట్ తీసివెయ్యడంతో అందమైన రొమ్ములు ఆసాంతం కనుపించసాగాయి.

దగ్గరగా వెళ్లి తట్టాడు వాసు.

ఉలిక్కిపడి లేచికూర్చుంది రోజా. కళ్లుతెరచి చూసింది.

“నువ్వా?” అంది ఆశ్చర్యంగా.

“నేనే”

“ప్రొద్దుటేవచ్చావేం! ఇంట్లో అమ్మలేదూ...” అడిగింది.

“ఏమో? కనుపించలేదు. ఏమిటీ అవతారం. గబగబలేచి

బట్టలు సర్దుకో! నీకో ముఖ్యమైన విషయం చెప్పాలి." అన్నాడు వాసు.

రోజా మంచందిగి, లోపావడా బొందు సరిచేసుకుని, చీర సర్దుకొని కట్టుకొంది. తలగడ క్రింద పెట్టిన జాకెట్ తీసి తొడుక్కుంది. వాసు చూస్తూ నిలుచున్నాడు.

"నువ్విలా కూర్చొనుండు. బాత్‌రూం వెళ్ళొస్తాను!" అంటూ గదిలోంచి వెలుపలకు దారి తీసింది.

వాసుకు అపరిమితమైన ఆనందంగానూ, ఉత్సాహంగానూ వుంది. ఆ ఉదయం తెలుసుకొన్న రహస్యం రోజాకు చెప్పి, ఆమెను ఆశ్చర్యంలో ముంచెత్తి పోవాలని ఎకాయెకినవచ్చాడు.

రోజా అందాన్ని అమ్ముకుని జీవించే మామూలు బజారు మనిషి. ఆమెతో అతనికి పరిచయమయి నెలరోజులైంది. ఆమెపైన పిచ్చిప్రేమలాంటిది కలిగింది. దాంతో రోజా రావడం మొదలెట్టాడు. డబ్బిచ్చినన్నాళ్ళు వాళ్లమ్మగా చెలామణి అయ్యే అప్పలమ్మ అభ్యంతరపెట్టలేదు. లేకుండా వచ్చిన రోజున తిట్ల వర్షం కురిపించి వీధిలోంచే తరిమి వేసింది.

"అమ్మాయి! రోజా! ఇంకా నిద్రలేవలేదూ!" అరచు కుంటూ అడుగెట్టింది అప్పలమ్మ. ఆమెకు ఎదురుగా ప్రత్యక్ష మైన వాసును చూడగానే కోపం కట్టలు తెంచుకొంది.

"నువ్వా? ఎప్పుడు దిగడ్డావు?" ఈసడింపుగా అడిగింది.

"ఇప్పుడే!" చెప్పాడు వాసు.

"రోజా ఏది?"

"బాత్‌రూంకు వెళ్లింది."

"నిన్న చెప్పాను. బుద్ధిలేదూ. ప్రేమా, దోమా, అంటూ తిరిగ్గా కూర్చుని కబుర్లు చెప్పడానికి నేనేం మహారాణినా?

నాకూతురు రాజకుమారా?'' మళ్లీ అడిగింది నిన్నటిమాటలే. ఆపైనపెంచబోయే తిట్లకు ఉపోద్ఘాతంలా.

''అనవసరంగా మాట్లాడకండి. నిన్నటిసంగతివేరు. ఇవాల్టి పరిస్థితి వేరు!''

''ఏం? రాత్రికిరాత్రి లాటరీలో లక్షలొచ్చాయా. లేక వేలు విడిచిన మామగారైన ధరణికోట రాజుగారు ఆస్తంతా నీ మొహాన కొట్టి, స్వర్గానికి చెక్కేశాడా? అడిగింది అప్పలమ్మ.

''స్వర్గానికైతే పోలేదుగానీ, ఆయన నాకు వేలువిడిచిన మామగాదు. ఖచ్చితంగా వరసలోని మేనమామే. అంటే మా అమ్మకు స్వయంగాతమ్ముడే!'' అన్నాడు వాసు.

''ఇదో కొత్త ఎత్తు పెట్టుకొని వచ్చావన్నమాట. వెళ్లు వెలుపలికి.'' అంది కోపంగా అప్పలమ్మ.

అంతలో లోనికొచ్చిన రోజా ''అమ్మా! ఆయన చెప్పేదేదో కాస్తవినరాదూ! ఆ తర్వాత వెలుపలికి తరమవచ్చు.'' అంది.

''అది మర్యాదస్తుల లక్షణం. రోజా! ఈ దినం నా పాత పుస్తకాలు తిరగేస్తుంటే, వాటిల్లో ఈ కవరు దొరికింది. అందులో ఈ ఫోటో, దానితో పాటు మాఅమ్మరాసి పెట్టిన ఈ ఉత్తరం దొరికాయి. నువ్వే చదువు. అసలు సంగతి అర మవుతుంది.'' అంటూ కవరు అందించాడు వాసు.

రోజా ఫోటో చూసి ప్రక్కన పెట్టి ఉత్తరం పూర్తిగా చదివింది. ఆమె కళ్లు మెరిశాయి.

''అమ్మా!'' అరచింది ఆనందాతిశయంతో.

''ఏమిటే?'' అడిగింది అప్పలమ్మ.

''ఈయన నిజంగానే ధరణికోట రాజాగారైన గజపతిరావుకు మేనల్లుడు. వీళ్ల అమ్మ ప్రేమించి ఒకతనితో లేచిపోయింది. వీరు పుట్టగానే ఆయన పోయాడు. ఆ తర్వాత కొన్నేళ్లకు

ఆమెకూడా పోయింది. ఆ తర్వాత.........!''

''ఈయన మిగిలాడు. మన ప్రాణాలతోడుకు త్రాగేందుకు. దీనివల్ల మనకేంజరుగుతుంది?'' అడిగింది అప్పలమ్మ కూతురి మాటలకు మధ్యలోనే అడ్డొచ్చి.

''ఆయనకెవ్వరూలేరు. ఆ విషయం బహుశా మీకు తెలిసి వుండవచ్చు. ఐదేళ్లక్రితం కారెక్సిడెంటులో ఆయన భార్య ఇద్దరుపిల్లలు అకాలమరణం పాలయినారు. ఆ ఆస్తికంతా నేనే ఏకైక వారసుణ్ని. అంటే కోటీశ్వరుణ్ని. ఏచిన్న కోర్టులో కేసువేసినా నా వారసత్వం చెల్లుతుంది. దానికి నా దగ్గరున్న సాక్ష్యాలు ఈ ఫోటో, ఉత్తరం, చాలు.''ఆ తల్లీ కూతుళ్లను గమనించాడు.

''క్షమించు బాబు! తేలీక ఏదో అన్నాను. అయినా అల్లుడితో ఆ మాత్రం సరదాపడకపోతే అత్తగారి గొప్పతనం ఏముంటుంది?'' అంది అప్పలమ్మ.

''వరస ముదిరిందే అత్తయ్యా! పాతిక రూపాయల్లేవని పాడు తిట్లు తిట్టావ్. అయినా నీ గుమ్మం ముందు కొచ్చాను. ఎందుకో తెలుసా! రోజాను ప్రేమించాను. ఆమె నాకు కావాలి. శాశ్వతంగా నాకు స్వంతంకావాలి. ఆమె గతంగానీ, ప్రస్తుతం గానీ, నాకు అవసరంలేదు. ఈ డబ్బురాగానే ఆమెను పెళ్లాడి, ఆమెకోసం స్వర్గం నిర్మిస్తాను. దానికి నిన్ను కాపలా పెడతాను. ఏమంటావు?'' అడిగాడు, వాసు ఉత్సాహంగా.

''ఆనందంగావుంటాను. మీరు మాట్లాడుతూ వుండండి. నేవెళ్లి కాఫీ తెస్తాను.'' అంటూ లోనికురికింది అప్పలమ్మ.

''వాసూ!'' పిలిచింది గోముగా రోజా.

''రోజా!'' పలికాడు వాసు మత్తుగా.

''అంతడబ్బొస్తే, నాకు కారు కొనిపెట్టవూ.''

"ఒక్కటికాదు. ఐదు!"

"బంగళా?"

"ఇంద్ర భవనం కట్టిస్తాను."

"ఇంకా......"

"నన్నడగొద్దు. నీకు ఏం కావాలో, అవన్నీ కొనుక్కో. నాక్కావలసింది మాత్రం ఇవ్వు. చాలు!" అన్నాడు వాసు.

"ఏం కావాలి?"

"తెలీదా! మత్తులో ముంచి, చిత్తుచేసే నువ్వు, నువ్వు కావాలి!" అన్నాడు వాసు ఆమెను రెండుచేతులతో తన కౌగిట్లోకి లాక్కుంటూ.

"పరగడుపున ఈ పనులు పనికిరావు అల్లుడూ! అలసి పోతారు. ముందీ టిఫిను, కాఫీ తీసుకోండి!" అంటూవచ్చింది అప్పలమ్మ.

వాసు, రోజాను వదిలేసి దూరంగా జరిగాడు.

అప్పలమ్మ అందించిన టిఫిను తినటం మొదలెట్టారు ఇద్దరూ.

"వాసూ! ఈ డబ్బు మనకెప్పుడు చేతికందుతుంది?" అడిగింది రోజా.

"నేను మామయ్యను కలుసుకోవాలి. మాట్లాడాలి. నేనెవరో ఆయనకు బుజువు చెయ్యాలి. ఆ తర్వాత అక్కడే మకాం పెట్టాలిమనం. బాగా ముసలి వాడయినాడు. ఇంక ఎంతో కాలం బ్రతకడని విన్నాను. ఆయన పోయాక అంతామనదే!" అన్నాడు వాసు.

"అయితే ఇవాళే వెళ్దాం!"

వద్దు! ఆయన దగ్గరకు వెళ్ళేముందు కాస్త మంచి బట్టలు వేసుకోవాలి. ఇప్పటిదాకా నేను గౌరవంగానే బ్రతుకు

తున్నానని ఆయనకు నమ్మకం కలిగించాలి. చిల్లర దొంగతనాలు చేస్తూ, అప్పుడప్పుడూ అత్తవారింటికెళ్లి వస్తున్నానని తెలిస్తే నన్ను ఆయన దరిదాపులక్కూడా రానివ్వడు."

"నువ్వొక్కడివే వెళ్తొస్తావా?"

"ఆఁ! అంతా సెటల్ చేసుకున్నాక నిన్ను తీసుకెళ్తాను. అక్కడికి మకాం మార్చేలోగా నీ మెళ్లో ఒక పసుపు తాడుని కడతాను. లేకుంటే నమ్మడు."

"నీ యిష్టం! కావాలంటే ఇప్పుడే కట్టు." అంది రోజా.

ఇద్దరూ టిఫిను తినటం ముగించి కాఫీ సేవించడం కూడా పూర్తి చేశారు.

"మీ అమ్మనడిగి నాకు ఐదొందలు అప్పుగా ఇప్పించు. నాలుగైదు రోజుల్లో ఇచ్చేస్తాను." అన్నాడు లేస్తూ.

రోజా లోనికి వెళ్లి ఐదునిముషాల్లో తిరిగొచ్చిందిడబ్బుతో.

"అమ్మ అప్పు ఇవ్వడానికి భయపడింది. నేనెలాగో నచ్చచెప్పి తెచ్చాను. త్వరగా తిరిగి ఆమె మొహాన కొట్టు." అంది రోజా.

"అలాగే! ఇంతకు ఇంత చేర్చి పారేస్తాను." అంటూ అందుకుని జేబులో పెట్టుకున్నాడు.

రోజా దగ్గర సెలవు పుచ్చుకుని వెలుపలికొచ్చాడు.

2

రాజా గజపతిరావుగారు కళ్లు మూసుకొని కాళ్లు చాపుకుని వాలుకుర్చీలో జేరబడి, ఏదో ఆలోచించుకోసాగారు.

ఎవరో మనిషి దగ్గరగా నడచివచ్చిన అలికిడైంది. కళ్లు తెరవకుండనే.

"ప్రసాద్! రా! అలా కూర్చో!" అన్నాడు రాజాగారు.

"నమస్తే! ఎలావున్నారు? రాత్రి బాగా నిద్రపట్టిందా?" అడిగాడు ప్రసాద్ కూర్చుంటూ. అతను రాజా వారికి

ఎస్టేట్ మేనేజర్. వారి వ్యవహారాలన్నీ ఈపదేళ్ళుగా చూస్తూ వున్నాడు.

"ఆః! అయినా నాకు కావలసిందీ నిద్రగాదు. దీర్ఘ నిద్ర. ఎంతో జీవితం ముందుంచుకొన్న నా పిల్లలిద్దరూ నా కళ్ల ముందే పోయారు. నేను మాత్రం మొండిగా, మోడయి బ్రతుకుతున్నాను. నాకు ఎప్పుడు నిష్కృతి లభిస్తుందో అర్థం కావడంలేదు." అన్నాడు రాజాగారు.

"అలా అనకండి సార్! యిలాంటివాళ్ళ చిరాయువుతో వుండాలి. అప్పుడే సమాజానికి కొంతయినా మంచి జరుగుతుంది."

"ప్రసాద్! నేను చెప్పిందేం చేశావ్?"

"ఏ విషయం మీరడిగేది?"

"అదే మన బంగళాలోవున్న జవాహరీ అంతా అమ్మేవిషయం ఎవరినన్నా మాట్లాడావా?"

"లేదుసార్ రెండ్రోజుల్లో ఏర్పాటు చేస్తాను." అన్నాడు ప్రసాద్.

"ఆలస్యం చెయ్యకు నాకు త్వరగా డబ్బు కావాలి."

"అలాగే! ఇంకో విషయం చెప్పాలని వచ్చాను." అంటూ ఆగాడు.

"అనుమానిస్తావేం? చెప్పు." అన్నాడు రాజాగారు.

"మీకు దగ్గర బంధువునంటూ ఒకతను వచ్చికూర్చున్నాడు. మిమ్మల్ని చూడాలట. మాట్లాడాలట. అతనివెంట అందమైన స్త్రీ కూడావుంది." చెప్పాడు ప్రసాద్.

"ఎలాంటి బంధుత్వమో చెప్పారా?"

"లేదు!"

"ఎందుకని?"

"ఆ వివరాలు మీకే చెప్తామన్నారు. మిమ్మల్ని అడిగి పంపు తానని చెప్పి, ఆఫీస్ గదిలో కూర్చోబెట్టి వచ్చాను. పంప మంటారా?"

"వెంట తీసుకునిరా! వాళ్ళతోపాటు నువ్వూవుండు." అన్నారు రాజాగారూ.

ఐదు నిముషాల తర్వాత ప్రసాద్, వాసునూ, రోజాను వెంట బెట్టుకొచ్చి రాజాగారి ముందు నిలబెట్టారు.

వాలు కుర్చీలో లేచి కూర్చున్నాడు రాజా, ఎదురుగా వున్న మనుషుల్ని పరిశీలనగా నఖశిఖపర్యంతం, పరిశోధన చేసినట్లు చూసి, చిన్నగా దగ్గి "మీ ఇద్దరిలో ఎవరు నాకు బంధువులు." అడిగాడు.

"నేను." అన్నాడు వాసు అడుగు ముందుకేసి.

"ఏమిటి నాతో నీ బంధుత్వం?"

"మీకు మాధవి అనే చెల్లెలుండేది. బహుశా మరచిపోలేదను కుంటను. ఆమె మీ ఇష్టానికి వ్యతిరేకంగా, ప్రేమించిన వ్యక్తి తోలేచిపోయింది. నే నామెకుమారుణ్ణి. కావాలంటే ఈ ఫోటో, మా అమ్మ నాకోసం రాసి పెట్టిపోయిన ఈ ఉత్తరం చూడండి!" అన్నాడు వాసు కవరు అందిస్తూ.

రాజాగారు వాట్ని అటు ఇటూ త్రిప్పిచూసి తిరిగి ఇచ్చేశాడు. "ఇక్కడికెందుకొచ్చావ్?"

"మీకు జరిగిన ఘోరమైన నష్టం విని బాధపడ్డాను. ఈ వయసులో వుండలేక, గుండెజబ్బుతో బాధ పడుతున్న మీకు! రక్తబంధువుగా, సేవచేద్దామని నా భార్యతోవచ్చాను." అన్నాడు వాసు.

"నా చెల్లెలు ఎప్పుడో చచ్చిపోయింది. ఆమెను గుమ్మం త్రొక్కనివ్వలేదు. అలాంటిది నిన్ను నేను ఆదరిస్తానని ఎందు

కనుకొన్నావ్?''

''రక్తం, నీళ్ళు కాదు గనుక'' టక్కున చెప్పాడు వాసు.

''మాటకారివే! తిండిలేదనీ, గుడ్డలేదనీ, రోజూ నా దగ్గరకు ఎంతోమంది సాయంకోసంవస్తారు. మిమ్మల్ని వాళ్లలో లెక్కించుకొని, చెరోవంద కావాలంటే ఇచ్చి పంపుతాను. అంతకు మించి నా వద్ద ఆశ్రయంగానీ, నా ఆస్తిలో భాగంకానీ ఆశించకుండా వెళ్లిపోండి!'' అన్నాడు రాజాగారు కోపంగా.

''మామయ్యా!'' అరచాడు వాసు ఆవేశంగా.

''ఏమయ్యా! మారు మాట చెప్పకుండా నోరు మూసుకొని వెళ్లిపో!'' అర్చాడు అంతకన్నా పెద్ద గొంతుకతో రాజాగారు.

''వెళ్తాను. వెళ్లి కోర్టులో కేసువేస్తాను. నా వాటా నా కెలారాదో చూస్తాను. రోజా! రా! పోదాం!'' అంటూ వెలుపలికి కోపంగా నడచాడు. రోజా అతన్ని అనుసరించి వెళ్లిపోయింది.

''బాబుగారూ!'' పిలిచాడు ప్రసాద్.

''ఏమిటి?''

''అతను మీ మేనల్లుడు. ఆస్తిలో వాటా ఇవ్వకున్నా, ఆశ్రయం ఇచ్చి వుంటే బాగుండేదనుకుంటాను. అనవసరమైన కోర్టు కేసులుతప్పివికూడాను.'' తనకు తోచింది చెప్పాడు ప్రసాద్.

''అపాత్రదానం చెయ్యడం పద్ధతికాదు. నేనేం చేస్తున్నానో. నాకు తెలుసు కంగారు పడకు. నే చెప్పినట్లు చెయ్యి.'' అన్నాడు రాజాగారు.

''అలాగే'' అనిచెప్పి శెలవు తీసుకొని ఆఫీసుగదికి తిరిగి వచ్చాడు. ప్రసాద్ టేబుల్ ముందున్న కుర్చీల్లో ఆసీనులయి వున్న వాసు, రోజా, కనుపించారు.

"మీరింకా ఇక్కడే వున్నారా?" అడిగాడు కూర్చుంటూ ప్రసాద్.

"ఆఁ! మీతో ఒక్క విషయం మాట్లాడుదామని..." నసుగుతూ అంది రోజా.

"నాతోనా? ఏమిటి? చెప్పండి!"

"రాజాగారు ఏదైనా వీలునామామా రాశారా?" అడిగింది రోజా.

"ఆ విషయం మీ కెందుకు?"

"అవసరం కాబట్టి అడుగుతున్నాం." అన్నాడు వాసు.

"మీకు రాజాగారిగురించి సమాచారం అందించినందువల్ల నాకు కలిగే లాభమేమిటి?" సూటిగా అడిగాడు ప్రసాద్.

"మాకు వచ్చేవాటలో సగం నీకు ఇస్తాం!"

"నోటిమాటేగా? సులభంగా చెప్తారు! ఎవరైనా—?" అన్నాడు ప్రసాద్.

"నీకు అనుమానంగా వుంటే అగ్రిమెంటురాయి. సంతకం చేస్తాను." అన్నాడు వాసు.

"గుడ్! ఇది బాగుంది. రేపు సాయంత్రం మీ రిద్దరూ క్వాలిటీకిరండి. కలుసుకుందాం. వివరాలు అక్కడ మాట్లాడు కుందాం." అన్నాడు ప్రసాద్.

"థాంక్స్! వస్తాము." అంటూ లేచారు ఇద్దరూ.

పోర్టికోదాకా సాగనంపి తిరిగివచ్చి కూర్చున్నాడు ప్రసాద్ తన పరిస్థితి నెమరువేసుకొనసాగాడు.

అతను రాజాగారి దగ్గర ఉద్యోగంలో చేరి పదేళ్లయింది. జీతం రాళ్లుతప్ప పైన పదిపైసలుకూడా చిక్కవు. రాజాగారు చాలా తెలివిగలవాడు. ప్రతి వ్యవహారం తనే స్వంతంగా చూచు కునేవాడు. వారి భార్యా పిల్లలు పోయాక, ప్రసాద్‌కు కొంత

స్వాతంత్ర్యం చిక్కింది. కానీ డబ్బు మాత్రం చిక్కలేదు. అంత దాకా ఆయనకు వారసులెవ్వరూ లేరనుకుంటూ వుండిపోయాడు. అంతకు నెలరోజులముందు లాయర్ని పిలిచి వీలునామా వ్రాయించాడు. వివరాలు పూర్తిగా తెలియకపోయినా అందులో తనకు ఏ విధమైన వాటాగానీ లేదని మాత్రం తెలుసుకున్నాడు. ఆస్తినంతా నాలుగు భాగాలుచేసి, పిల్లల ఆసుపత్రికీ, ఆడ పిల్లల కాలేజీకి, అనాథశరణాలయానికీ, వెంకటేశ్వరస్వామి దేవాలయానికి, సమానంగా చెందాలని కోరాడు.

ఈ విషయం తెలిసింది మొదలు ప్రసాద్‌కు రాజాగారిపైన కక్ష, కోపం అసూయ, పుట్టుకొచ్చాయి. అర్ధరాత్రిపూట గొంతు పిసికి చంపుదామనుకున్నాడు. దీనివల్ల ఆస్తి చిక్కక పోగా, తను పోలీసులకు చిక్కి పోవలసివస్తుందని భయపడి మానుకున్నాడు.

ఈ దినం, వాసు, రోజాల రాక అతనిలో క్రొత్త ఆశలు చిగురింపజేసింది. వాళ్లకు ఆశ్రయమిస్తాడేమోనని ముందు భయ పడిపోయాడు. ప్రసాద్. తన్ని తరిమేశాక చూచి ఆనందించాడు.

ప్రసాద్‌కు లేని అవలక్షణం లేదు. జూదం, త్రాగుడు, వ్యభిచారం, లాంటి అన్ని గుణాలు వున్నాయి. వాటికి డబ్బు అవసరం. దానికోసం ఏదో ఒకటి చెయ్యాలన్న తపనలో గత నాలుగేళ్లలో, రాజాగారి జవహారీలో కొంత భాగం నగదుగా మార్చి వాడుకున్నాడు. దాని అమ్మకం గురించి రాజాగారు ప్రశ్నించినప్పుడల్లా, కూడసాకులుచెప్పి, తప్పించుకొచ్చాడు ఇప్పటిదాకా.

జోడి కావాలనిపించింది. కానీ ఆమె వాసు భార్యని చెప్పాక కొంత నిరుత్సాహపడ్డాడు.

టెలిఫోన్ తీసి నెంబరు త్రిప్పి, కనెక్షను దొరకగానే, వాసు, రోజాల వివరాలు చెప్పి, వాళ్ల గురించి సాధించగలిగిన సమాచారమంతా సేకరించి మరుసటి దినం సాయంత్రంలోగా అందివ్వమని పురమాయించారు.

3

ఆలోచిస్తూ కుర్చీలో వెనక్కి జేరపడ్డాడు.

ఆటోదిగి డబ్బిచ్చి బార్‌లోకి దూరాడు ప్రసాద్. మధ్యగా నిలుచుని తనకు కావలసిన వ్యక్తులకోసం సర్వే చేశాడు కళ్లతో. మూలగా ఖాళీగావున్న టేబుల్ వెనక కూర్చున్న రోజా కనుపించింది. తిన్నగా అటుకేసి వెళ్లాడు.

"సారీ! లేటయింది!" అంటూ కూర్చున్నాడు ప్రసాద్.

"ఫరవాలేదు!" గ్లాసు పెదాల కందించుకుంటూ అంది రోజా.

"మీవారేరి?"

"మందుకాస్త ఎక్కువయింది. మత్తు క్రమ్ముకొచ్చింది. అక్కడే వుండిపోయారు. మిమ్మల్ని నిరాశపరచడం ఇష్టంలేక నేనొచ్చాను." అంది రోజా.

"ఆడించేది నువ్వని, నిన్ననే పసిగట్టాను. అతనితో నాకేం పనిలేదు. అసలు వ్యవహారం మాట్లాడుకుందాము?"

"ఓ. కే. మీకూ మందు తెప్పిస్తాను." అంది రోజా వాలు చూపులు చూస్తూ, వలపు బాణాలు వదుల్తూ.

"మీరు చచ్చి గీపెట్టినా, ఆస్తిలోవాటా ఇవ్వడు రాజాగారు. కోర్టులో కేసువేసినా చెల్లదు. వాళ్ల వంశాచారం ప్రకారం, రాజరికం సంక్రమించిన వ్యక్తికే ఆస్తిపైన అన్ని హక్కులూ

వుంటాయి. తోడబుట్టిన వాళ్ళకు ఇష్టమైతే ఇస్తారు. లేకుంటే లేదు. మీరు కోర్టుకు వెళ్ళడం వృధా ప్రయాస!''

"అని చెప్పమని రాజాగారు పంపారా మిమ్మల్ని?'' గ్లాసు టేబుల్‌పైన పెడుతూ అడిగింది రోజా.

"లేదు! నాకు తెలిసిన నిజమది! చెప్పాను.''

"మనకా ఆస్తిలో వాటాకావాలి! ఎలావస్తుందో ఆలోచించండి. మమ్మల్ని మీరేం చెయ్యమంటే అదిచేస్తాం!'' అంది రోజా.

"గుడ్! నేను ఒక పథకం ఆలోచించాను. జాగ్రత్తగా అమలుజరిపితే సగం దక్కించుకోవచ్చు. ఆ సగం మనం సమానంగా పంచుకుందాం!''

"ఓ. కే!''

"రాజాగారు విల్లు రాశారు. అందులో ఎవ్వరికీ ఏమీలేదు. ఆ విల్లు ప్రస్తుతం బాంక్‌లోవుంది. దాన్ని మనం దొంగిలించాలి. వేరే విల్లు రాయించి, దీని స్థానంలో దాన్ని పెట్టాలి. అంతే!''

"ప్లాను బాగుంది. రాజాగారి సంతకం కావాలిగా?''

"ఫోర్జరీలు చెయ్యడంలో పద్మశ్రీలు సంపాదించినమనిషి నాకు తెలుసు. అతన్ని వాడుకుందాం. మీ పనల్లా విల్లు దొంగలించితేవడం. క్రొత్త విల్లు మళ్ళి పెట్టడం. ఆ తర్వాత రాజాగారు కన్ను మూసిందాకా ముక్కు మూసుకోని కూర్చోవడం. వారు పోయాక వచ్చి ఆస్తిలోవాటా తీసుకొని అనుకున్న ప్రకారం అందులో సగం నాకివ్వడం.'' అన్నాడు ప్రసాద్.

"ఆ వీలునామా దొంగిలించడం. ఎలా ?''

"దొంగతనాల్లో ఆరితేరిన మీ రిద్దరూ ఆలోచించుకోవల్సిన విషయం అది.'' అన్నాడ ప్రసాద్ నవ్వుతూ.

"మాగురించి నీకు చాలాతెలుసుననుకుంటాను" అందిరోజా.

"తెలుసకోవడం నావిధి, వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టి తెలుసుకున్నాను నీ గత చరిత్ర, నువ్వెంత మందికి, ఏయే ధరలకు అమ్ముడుపోయింది కూడా నా దగ్గర లిస్టుంది. చూస్తావా?"

"అవసరంలేదు!"

"నన్ను మోసం చేసేందుకు ప్రయత్నించారంటే మిమ్మల్ని అర నిముషంలో పోలీసులచేత అరదండాలు వేయించి, జైలుకు పంపించగలను. మరచిపోకండి!" హెచ్చరించాడు ప్రసాద్.

"ఆ విషయము వదిలేసి అసలు సంగతి చెప్పు. ఆ విల్లు ఏ బ్యాంకులో వుంది?" అడిగింది రోజా.

వివరంగా చెప్పాడు ప్రసాద్. వింటూ తలూపింది.

"దాన్ని దొంగిలించడం అంత తేలికగాదు. మరేదైనా పథకం ఆలోచించలేవూ?"

"ఆరేళ్ళనుంచి ఆలోచిస్తూనే వున్నాను. ఇంతకుమించి మరో మార్గం కనుపించలేదు. మీరు సాధించలేనిదిగాదు. పట్టుదల విడవకుండా, ఎవ్వరికీ పట్టుబడకుండా సాధించగల రన్న నమ్మకం నాకుంది.. అది మీ చేతుల్లోకిరాగానే నాకు ఫోన్ చెయ్యండి. తర్వాత కార్యక్రమం నిర్ణయిస్తాను." అంటూ లేచాడు.

రోజా కదలకుండా కూర్చుంది.

ప్రసాద్ వెళ్ళిపోయాడు వెలుపలకు.

వాసు లోనికొచ్చాడు.రోజాను వెతుక్కుంటూ వెళ్ళి ప్రక్కనే కూర్చున్నాడు. "ఏమంటాడువాడు?" అడిగాడు కోపంగా.

"మర్యాదగా మాట్లాడటం నేర్చుకో!" అంటూ ప్రసాద్ చెప్పిందంతా చెప్పింది.

"కత్తుల బోనులోకి మనల్నిదింపి, తమాషా చూద్దామను కున్నాడులావుంది. అది అసాధ్యం" అన్నాడు.

"ఊరకే వస్తుందా డబ్బు. కష్టపడాలి. సాహసంచెయ్యాలి."

"నాకా డబ్బు అవసరంలేదు."

"అయితే మళ్లీ మా అమ్మ నిన్ను గుమ్మంపైన కాలు పెట్టనీవ్వదు. జాగ్రత్త!" అంది రోజా నవ్వుతూ.

"అవునవును." అంటు ఆలోచనలో పడ్డాడు.

బ్యాంక్‌లో లాకర్లకు రెండు తాళాలుంటాయి. ఒకటి లాకర్ అద్దెకు పుచ్చుకున్న మనిషి దగ్గర మరొకటి, బ్యాంక్ వాళ్ల దగ్గర వుంటాయి. తెరవదలచుకొన్నప్పుడల్లా ఆ రెండు తాళాల్ని ఉపయోగించాలి. ఏ ఒక్కదానితో ప్రయత్నించినా ప్రయోజనముండదు.

రాజాగారు తాళంచెవి మొలలో కట్టుకున్నారో, లేక మెడకు వ్రేలాడ వేసుకున్నారో తేలీదు. బ్యాంక్ వాళ్ళ తాళాలు ఎక్కడ దాస్తారో తెలుసుకోవాలి. ఆ తర్వాతే ఒక పథకం ఆలోచించ గలిగేదని రోజాకు తెలుసు. అంతా ఆలోచించి, ఇలా చేసుకు రమ్మని పంపితే, వెనుకా ముందు చూడకుండా, లంకలో దూకిన హనుమంతుడిలా, రంగంలో దిగుతాడు వాసు.

"ఇవాల్టినుంచి రోజూ బ్యాంకుకువెళ్లి. ఏదోకనున్నవాడిలా అటు ఇటు తిరుగుతూ లాకర్లు, తెరచేందుకు తాళాలు ఎవరి దగ్గరనుండి తీసకుంటున్నారో గమనించు." ఆ గుమస్తా అడ్రసు ఏమిటో, అతని బలహీనతలేమో తెల్సుకో. ఆ తర్వాత ఏం చెయ్యవలసింది ఆలోచిస్తాను. ఈ లోగా రాజాగారి వద్దనున్న తాళం తస్కరించే మార్గం ఆలోచిస్తాను. అంది రోజా.

"రోజా! నీతల్లో మొత్తం మెదడు తప్ప మరేంలేదు!"

అన్నాడు వాసు మెచ్చుకోలుగా.

బిల్లిచ్చి ఇద్దరూ వెలుపలకు వచ్చారు.

"నేను బ్యాంక్‌కు పోతాను." అన్నాడు వాసు.

"అలాగే! నేను ఇంటికి పోతాను. ఎక్కడతిరిగినా, రాత్రి ఇంటికొచ్చేయ్!" అంది గోముగా చూస్తూ.

"ఆ ఆశ పెట్టే ఈ అడ్డమైన చాకిరీ చేయిం కొంటున్నావ్!" అంటూ అక్కడ్నుంచి కదలి వెళ్ళాడు.

రోజా కూడా ఆటో ఎక్కి ఇంటి అడ్రసు చెప్పింది. ఇల్లు చేరేసరికి అప్పలమ్మ వాకిట్లోనే నిలిచివుంది, ఆత్రుతగా.

"ఎక్కడికెళ్ళావే! మంచి బేరాలు రెండొచ్చాయి సమయాని లేకుండాపోయావ్?" అందినొచ్చుకుంటూ.

విసుగ్గా తల్లికేసి చూసింది. అప్పలమ్మ నోరు నొక్కు కుంది. తిన్నగా తన గదిలోకి వెళ్లి తలుపులు బిడాయించుకొ మంచానికి అడ్డంగా పడుకుంది. శరీరం హాయిగా మత్తులోకి అందులోనుండి మగత నిద్రలోకి తూలి పోయింది.

మళ్లీ కళ్ళు తెరిచేసరికి ఎదురుగా ఎవరో తలుపులు దబదబ బాదుతున్న శబ్దమైంది. లేచి వొళ్ళు విరుచుకుని వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా అప్పలమ్మ నిలుచునివుంది.

"ఎందుకలా బాదుతావ్ తలుపుల్ని?"

"అబ్బాయొచ్చాడు!" అంది వందకాగితం మడచి పట్టు కుంటూ.

"వద్దన్నాగా? పాడుబుద్ధి పోనిచ్చుకున్నావుగాదు!" అంటూ హాల్లోకి చూసింది. ప్రసాద్ కనుపించాడు. కన్నుకొట్టాడు తన్ను తెలిసినట్లు చూడొద్దన్నట్లుగా.

"లోపలకురమ్మను." అంటూ తన గదిలోకి వెళ్లింది రోజా.

ఆమె వెంటనే ప్రసాద్‌లోనికొచ్చి తలుపులు బిగించాడు.
"ఇలా వచ్చావేం?"
"అర్జంటుగా మాట్లాడాల్సి వచ్చింది."
"ఏమైంది.?"
రాజాగారు మెట్లమీదనుండి క్రిందకు దిగుతూ కాలుజారి
్రరు. ఎముక విరిగిందనీ, బెణికిందనీ అన్నారు డాక్టరు.
ల్ వున్నారు. నమ్మకమైన పనిమనిషిని చూడమన్నారు
్ సేవలు చేసేందుకు. నీకోసం వచ్చాను." అన్నాడు ప్రసాద్
కోసమా? ఎందుకు?"
"నువ్వాయన మేనల్లుడి భార్యవు. ఇది అదనుగావచ్చిదూరు.
ునకు వాసు అంటే కోపం. నీ మీదేంలేదు. ముందు
ాపొమ్మంటాడు. కాస్త ప్రాధేయపడ్డావంటే, పనిమనిషిగా
చుకోవటానికి అభ్యంతరం చెప్పడు. ఆ తర్వాత మనపని
ుభం అవుతుంది." అన్నాడు ప్రసాద్.
"అయితే ఆయన కాలుజారిపడలేదన్నమాట." అందిరోజా.
"అలాగని ఎందుకనుకుంటున్నావ్?"
"ఆ మాత్రం తెలుసుకోలేని దద్దమ్మనుకాను. నువ్వే
శావ్. గుడ్. నువ్వెళ్ళు. నేనోగంటలో వస్తాను." అంది.
"నీకోసం నేను కాచుకుని వుంటాను. వచ్చెయ్యి." అంటూ
ాడు ప్రసాద్.

పది రూపాయల నోటు కౌంటర్‌లో ఇచ్చి చిల్లర తీసు
న్నాడు వాసు. వెనక్కి తిరిగివచ్చి విజిటర్సు కోసం వేసివుం
సోఫాల్లో కూర్చుని, సిగరెట్ వెలిగించాడు.
మూడోనెంబరు కౌంటర్‌పైన పెట్టివున్న ఇంగ్లీషుబోర్డు
వాడు. డ్రాఫ్టులు, సేఫ్టీ లాకర్లు, చూచే కౌంటర్ అదేనని

అర్థం చేసుకున్నాడు. దాని వెనుక అందమైన ఒక అమ్మా
కూర్చునివుంది. ఆమెనే గమనించ సాగాడు.

మాటిమాటికీ గాలికి ఎగురుతున్న వెంట్రుకల్ని సరి
కోవడమో, లేక పైటకొంగు సర్దుకోవడమో, రెండూగాకు
తెరచి పెట్టివున్న హాండ్‌బ్యాగ్‌లోంచి చిన్న అద్దం తీసు
మొహంచూసుకోవడమో చెయ్యసాగిందాఅమ్మాయి.

ఆమెను ఎలా వల్లో వేసుకోవడమాని ఆలోచించసా
వాసు. ఆమె కూడా వాసును గమనించింది. బ్యాంక్
అరగంటకల్లా వచ్చిన మనిషి, ఓపిగ్గా అంతసేపు తన్ను
నిస్తూ ఎందుకలాకూర్చున్నాడో అర్థంగాలేదు. ముందా
దొంగేమోనన్న అనుమానం కలిగింది. అతని బట్టలు, కూర
తీరు, సిగరెట్ తాగే దర్జా, ఆ అనుమానం ఆధార రహి
చేశాయి.

బ్యాంక్‌కు లంచ్ టైమ్ అయింది. కొన్ని తలు
మూశారు జనం కొద్దిమంది మాత్రం వున్నారు. వాసు
వెలుపలికి వచ్చాడు. గుమ్మంకేసి చూస్తూ నిలుచున్నాడు.

ఐదు నిముషాల తర్వాత ఆ అమ్మాయి వచ్చింది. క్రీ
వాసును చూసి రోడ్ దాటి ఎదురుగావున్న రెస్టారెంట్
వెళ్లింది.

వాసుకూడా రోడ్ దాటి వెంట వెళ్లాడు. రెస్టారెంట
దూరాడు. స్పెషల్ రూం తలుపు త్రోసుకొని పోతున్న
కనుపించింది. హడావుడిగా అటుకేసివెళ్లి, తను లోనికిదూర

వాసును చూడగానే టక్కునలేచి నిల్చుని "ఎవరునువ్వు
అడిగింది.

"భయపడకు! కూర్చో! నీ అందం చూచి పిచ్చెక్కిపో
చచ్చు సన్యాసిని. ధరణికోట రాజా గజపతిరావుగారి మే

ని. వారి ఆస్తికి ఏకైక వారసుణ్ణి.'' అన్నాడు వాసు.

''నిజంగానా?''

''అబద్ధాలు నిన్నుచూస్తూ చెప్పాలన్నా కష్టమే! కూర్చో!'' మెను పురమాయించి తను కూడా కూలబడ్డాడు వాసు.

ఆమె కూర్చుంది.

''నా వెంట పడ్డారెందుకు?'' అడిగింది

''నేను నిన్నటిదాకా ఫారెన్‌లో వున్నాను. ఇంటికి రాగానే ాటల ప్రస్తావనలో మా మేనేజర్ ప్రసాద్ నీ అందచందాల ురించి అదే పనిగా వర్ణించడం మొదలు పెట్టాడు. చూడా నిపించింది. వచ్చాను. తప్పా?'' అడిగాడు వాసు.

''కాదు, కానీ ఆ ప్రసాద్ ఎప్పుడూ తలెత్తి కూడా నన్ను రిగ్గా చూసేవాడుకాదు.'' అందామె.

''నీ పేరేమిటి?''

''అరుణ''.

''గుడ్. మంచిపేరు. మనం స్నేహితులుగా వుందాం. నీకు ్యంతరమా?''

''నో నో!''

''అయితే మన స్నేహితానికి ప్రారంభోత్సవ సూచకంగా క తప్పుపని చేద్దాం. దానివల్ల నా రహస్యం నీకూ, నీ రహస్యం ీకూ చిక్కుతుంది. ఒకొర్నొకరం ఆ భయంతోనన్నా అంటి ట్టుకొనివుంటాం. ఏ మంటావ్?''

''మీ మాటలు నా కర్థంగాలేదు.'' అంది అరుణ.

''నేను రాజాగారికి మేనల్లుడిని. అయినా ఏం ప్రయోజనం? యనకు నాపైన అనుమానం. ఒక్కపైసాకూడా ఇవ్వడు. ఖర్చులకు తంటాలు పడుతున్నాను. ఆయనకూడా పెద్ద ్డై పోయాడు. మరో సంవత్సరం బ్రతికితే ఎక్కువ. ఈ

లోపల ఆయన నాకు ఏ విధమైన అన్యాయం చెయ్యకుండ చూచుకోవాలి. నేను రాకముందే నాకేదైనా అన్యాయం జ‹ గిందో లేదో తేలీదు. అది తెలుసుకోవాలి నేను. అందుకు నీసాయ‹ కావాలి!'' అన్నాడు వాసు ఆశగా ఆమె కళ్లలోకి చూస్తూ

"నాసాయమా?'' అడిగింది ఆశ్చర్యంగా.

అవును. ఆయన వీలునామా ఏదోరాసి బ్యాంక్ లాకర్‌లో పెట్టాడు. ఒక తాళాం ఆయనదగ్గరవుంది. రెండోది నీదగ్గ రుంది. నాకా తాళం అరగంటసేపు ఇవ్వు. అలాంటిది చేయి‹ చుకొని ఇచ్చేస్తాను. రెండోది మామావు దగ్గరుంది. దాన్ని సులభంగా తీసుకోగలను.''

"అమ్మో! నాకు భయం.''

"ఉద్యోగం పోతుందనా?''

"ఆఁ!''

"ఈ సాయం చేసినందుకు నీకు యాభై వేలిస్తాను. భవిష త్తులో డబ్బు చేతికి రాగానే సినిమాలు తియ్యాలని వుంద‹ అప్పుడు నువ్వు వద్దన్నా హిరోయిన్ వేషం ఇస్తాను'' అన్నాడ‹ వాసు.

"ఏమైనా నాకు భయంగానేవుంది.''

"నీకు ఏ విధమైన అపాయంగానీ, మాటగానీ రాకుండ‹ చూసే పూచీనాది. రేపు మధ్యాహ్నం వస్తాను ఇదేటయిముక తాళం పట్టా. మళ్లీ నువ్వు వేళ్లేలోగా ఇక్కడికిక్కడే ఇచ్చే స్తాను.'' అన్నాడు వాసు.

అరుణ మాట్లాడలేదు.

"అలా లేకుంటే, నీకిస్తానన్న మొత్తంలో నూరోవంత‹ ఇచ్చానంటే, నీ మొహాన ఆసిడ్‌పోసి, కురూపిగా చేసేందు‹ ఇద్దరు మనుషులు సిద్ధంగా వున్నారు. రేపు మధ్యాహ్నం

నువ్విక్కడ నన్ను కలుసుకోకుంటే రేపు రాత్రికి నీ మొహం మారిపోతుందని మాత్రం హామీ ఇస్తున్నాను. వస్తాను!" అంటూ లేచాడు వాసు.

బిక్క చచ్చి కూర్చుంది అరుణ.

అనవసరంగా తను పెద్ద వల్లో చిక్కుకున్నట్లయిందని వాపోయింది. ఏంచెయ్యానూ తోచక అక్కడే కూర్చుండి పోయింది. బేరర్ గుర్తు చేశాక బయలుదేరింది బ్యాంకుకు.

5

"ఎవరది?" అడిగారు కళ్ళు మూసుకుని పడుకున్న రాజా గారు.

"నేనండీ! మీ మేనకోడల్ని." అంది రోజా మంచంవారగా మోకాళ్లపైన కూర్చుంటూ.

"ఎందుకొచ్చావ్? ఎవరు రమ్మన్నారు?" అడిగారు కఠి నంగా.

"మీ ఆస్తికోసం మాత్రంకాదు. ప్రసాద్ బజార్లో కను పించి మీకు జరిగిన ప్రమాదం గురించి చెప్పి, నమ్మకంగా పని చెయ్యగల మనిషికోసం వెతుకుతున్నానని చెప్పాడు. అలాంటి మనిషి దొరికిందాకా సాయంగా వుంటానన్నాను. సరేనన్నాడు. వచ్చాను." అంది రోజా.

"ఆ బడుదాయి ఎక్కడున్నాడు?"

"ఎవరు? వాసుగారా? ఉద్యోగం కోసం తిరుగుతున్నాడు."

"వాడికెవరిస్తారు ఉద్యోగం? ఏంచూసివాడ్ని పెళ్ళాడావ్? నా ఆస్తిలో వాటావస్తుందని చెప్పి నిన్ను మోసం చేశాడా?" అడిగాడు రాజాగారు.

"మా పెళ్లి జరిగేటప్పటికి, అతనికి, మీతో బంధుత్వం వున్న విషయమే తెలియదు." అంది రోజా.

ఆ తర్వాత సంభాషణ ఆగి పోయింది.

ప్రసాద్ వచ్చి రాజాగారితో కాసేపు మాట్లాడాడు. తర్వాత ఏఏ మందులు ఎలా ఇవ్వవలసిందీ, ఎప్పుడు ఇవ్వ సిందీ వివరించి చెప్పాడు రోజాకు. అంతా విని కాగితంమీ రాసుకుంది గుర్తుకోసం.

ఫ్లాస్కులోవున్న హార్లిక్సు గ్లాసులో పోసి అందించిం రాజాగార్కి. ఆయన మెల్లగాలేచి నడుంక్రింద రెం దిండ్లు పెట్టుకుని మెల్లగా త్రాగి గ్లాసు తిరిగి అందించాడ

"అమ్మాయ్! నాకు నిద్రవస్తున్నట్లుంది! నువ్వుకూ వెళ్లి పడుకోవమ్మా!" అన్నాడు రాజాగారు.

"నేను ఇక్కడే వుంటాను. మీకు ఏం కావలసినా 'రోజ అని పిలవండి చాలు పలుకుతాను." అంది.

"పాపం అనవసరంగా నిన్ను శ్రమ పెడుతున్నట్లున్నాన నీ ఋణం ఏలా తీర్చుకుంటానో ఏమో?" అంటూ సర కుని పడుకున్నాడు రాజాగారు.

రోజా అక్కడ్నుంచి కదలి హాల్లోకి వెళ్లింది. ప్రసా కూర్చుని వున్నాడు సిగరెట్ త్రాగుతూ. వెళ్లి ఎదురు కూర్చుంది.

"నేను చెయ్యగలిగింది చేశాను. ఇక మొత్తం మీ చేతుల వుంది. తెలివిగా, సుళువుగా కార్యం సాధించాలి." అన్నాడు.

రోజా నవ్వింది.

"ఎందుకలా నవ్వుతావ్?" అడిగాడు ప్రసాద్.

"ప్రమాదంతో కూడిన పనులు మా నెత్తిన వేశా తమాషా చూస్తూ కూర్చున్నావ్." అంది.

"వాటాకోసంవచ్చింది మీరు. మీతో చెయ్యికలపకున నాకు రావలసిందీ, కావాలసిందీ, నేను సంపాదించు కోగలను.

"ఎలా?"

"రాజాగారి వ్యవహారాలు మొత్తం నేనే చూస్తున్నాను లెక్కలు తారుమారుచేసినా కనుక్కునే వీరుడులేడు. అయినా. మీకు సాయంచేద్దామన్న ఉద్దేశ్యంతోనే ఇంత సాహసం చేస్తున్నాను. వాసు ఏమయినాడు? అతని ప్రయత్నాలు ఎంతదూరం వచ్చాయి?"

"ఏమో? ప్రొద్దుట్నుంచి తిరుగుతున్నాడు. నాకు కలవ లేదు!" అని రోజా అంటూండగా వాసు వచ్చాడు గదిలోకి.

"నూరేళ్లాయుస్సు నీకు రా! కూర్చో!" అన్నాడు ప్రసాద్.

వాసు వచ్చి రోజా ప్రక్కనే కూర్చున్నాడు.

"ఏమిటి? ఇద్దరూ తీవ్రంగా ఆలోచిస్తున్నారు?" అడిగాడు వాసు.

"నీపని ఎందాకా వచ్చింది?" అడిగింది రోజా.

బ్యాంక్‌లో పనిచేసే అమ్మాయిని ఎలా కలుసుకుందీ, బెద రించిందీ చెప్పి, రాజాగారి తాళం తాలూకు నమూనా అచ్చు వేసివున్న పారఫిన్ కేక్ చూపించాడు. ప్రసాద్, రోజా దాన్ని చూసి ఆనందించారు.

"రెండో తాళం రాజాగారివద్ద వుంది. దాన్నికూడా సంపాదించండి."

"అందుకే రోజాను వారి సేవలకు నియోగించాను. తాళాలు ఆయన తలగడ క్రింద వున్నాయి. మత్తుగా నిద్రపట్టేందుకు మందులో రెండు గార్డెనాల్ మాత్రలు వేసి ఇచ్చాం. ఇంకా కాసేపటికి బాగా నిద్ర పోతాడు. అప్పుడు రోజా వెళ్లి తాళం తీసుకుంటుంది. దాని ప్రింటు కూడా తీసుకొని, తిరిగి యధా ప్రకారం వారి తలగడ క్రింద పెట్టేద్దాం!" అన్నాడు ప్రసాద్.

ఆ ఐడియా అందరికీ నచ్చింది.

తాళాలు రెండూ చేతికి చిక్కినంత మాత్రాన, బ్యాంక్‌లాకర్ తెరచినట్లు కాదు. రాత్రిపూట తలుపులు పగులగొట్టి బ్యాంక్‌లో దూరడం అసంభవం. దానికి చాలా కట్టుదిట్టమైన కాపలా ఏర్పాట్లున్నాయి. పగలు పనిచేసే టప్పుడే ఎలాగో తంటాలు పడి పని పూర్తి చేసుకోవాలనుకున్నాడు వాసు. దానికి అతనో ప్లాను ఆలోచించాడు. తన పేరుమీద ఒక లాకర్‌నుతీసుకొని రోజూ దాన్ని తీసేందుకుఏదో ఒకమిషతో అక్కడికి వెళ్ల దలచుకున్నాడు. సమయం చూసి తనదానికి బదులు రాజాగారి లాకరు ఓపెన్‌చేసి, అందులో వున్న వీలునామా దొంగిలించి తేవడంకన్నా మరో సులభమైన మార్గం తోచలేదు. తన ప్లాను పూర్తిగా చెప్పాడు రోజాకూ, ప్రసాద్‌కు.

విని బావుందని తలూపారు.

లాకర్ తీసుకోవాలంటే, అందులో దాచేందుకు విలువైన నగలో, కాగితాలో, డబ్బులో, ఏవైనా వుండాలని అందరికీ తెలుసు. అందులో ఏం దాచడమని కొంతసేపు తర్కించుకున్నారు. చివరకు ప్రసాద్ రెండు నెక్లెస్‌లు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు.

అందరికీ ఆనందంగావుంది. తాము వేసుకున్న పథకం సులభంగా నెరవేరుతున్నందుకు సంతోషం పట్టశక్యంగాకుండా పోయింది.

"మీ వాటా తో మీరేం చేద్దామనుకుంటున్నారు?" అడిగాడు ప్రసాద్.

"పెద్ద సినిమా కంపెనీ పెట్టి, ఈస్ట్‌మెన్‌కలర్ చిత్రాలు తీద్దామనుకుంటున్నాం. నువ్వేంచేస్తావ్!" అడిగాడు వాసు.

"నువ్వుతీసే సినిమాలుచూస్తూ కూర్చుంటాను." అన్నాడు

గంటపదయినట్లు హాల్లోవున్న గోడగడియారం గంటలు

కొట్టింది. రోజా లేచి రాజాగారిగదివేపు వెళ్ళిపోయింది. ప్రసాద్‌కూడా ఆఫీసుగది వేపునడచాడు.

వాళ్ళు అటు వెళ్ళగానే వాసు, జేబులోంచి క్వార్టరు బాటిల్ తీసి, మూతిని, నోటికి తగిలించి, గడగడ తాగి, సీసా మూలలకు విసిరేశాడు. సిగరెట్ తీసి వెలిగించుకున్నాడు.

ప్రసాద్ తిరిగొచ్చి కూర్చున్నాడు. అతని చేతిలో కొన్ని కాగితాలున్నాయి. రోజాకూడా వచ్చింది.

"తాళాలు తెచ్చారా?" అడిగాడు వాసు.

"ఆఁ! గుత్తి మొత్తం తెచ్చాను. బ్యాంక్ తాళం ఏదో చూచుకోండి!" అంటూ అక్కడ పెట్టింది. ప్రసాద్ చకచక వెతికి, ఒకదాన్ని పట్టుకొని వాసుకి చూపిస్తూ "ఇదే" నన్నాడు.

వాసు దాని ప్రింటుకూడా తీసుకొని, తిరిగి ఇచ్చేశాడు. రోజా తాళాలగుత్తి తీసుకుని పరుగెత్తుతూ వెళ్ళి పోయింది లోనికి. గుమ్మంలో కడుగు బెట్టగానే నైట్‌లైట్ వెలుగులో మంచంమధ్య కూర్చున్న రాజాగారు కనుపించారు. చూచి భయభ్రాంతురాలై స్థాణువులా నిలుచుంది.

"రోజా! నీకెవరైనా దొంగ ఎదురొచ్చాడా?" అడిగాడు.

"లేదండీ!" అంది.

"వాడెవడో గదిలోకి వచ్చాడు. నా తలక్రింద తాళాలు తీశాడు. ఎంత తంటాలుపడ్డా ఒకరాగాన కళ్ళు తెరవలేక పోయాను. తీరా తెరచి చూసే సరికి అతను కనుపించలేదు."

"దొంగకాదు వచ్చింది. నేనే. ఇవిగో తాళాలు." అంది రోజా.

"నువ్వెందుకు తీశావ్?"

"తోట మాలి మూర్ఛవచ్చి పడిపోయాడు. వాడిచేతుల్లో పెట్టేందుకు తాళాలు తెమ్మన్నాడు ప్రసాద్. మీతలగడ క్రింద వుంటాయని అతనే చెప్పాడు. వచ్చి హడావుడిగా తీసు

కెళ్ళాను." అంది.

"అంతేనా! హడలి పోయాను. వాడి కెలావుంది.?"

"బాగానేవుంది." అంటూ దగ్గరగా వెళ్ళి తాళాలు యథా ప్రకారం రాజాగారి తలగడ క్రింద పెట్టేసింది.

"నువ్వెళ్ళి పడుకోమ్మా!" అంటూ ఆయన కూడా నడుం వాల్చాడు.

తిరిగొచ్చి రోజా జరిగింది చెప్పింది. ఆమె సమయస్ఫూర్తికి, తెలివికీ, ప్రసాద్ ఆశ్చర్య పోయాడు. తన దగ్గరున్నకాగితాల్ని అందించి, సంతకం చెయ్యమన్నాడు.

వాసు కదిలి "మాటమీద నమ్మకంలేదా?" అడిగాడు.

"మాట ఇచ్చిన వాళ్ళకు, సంతకం చేసేందుకు అభ్యంతర మేమిటి?" అడిగాడు ప్రసాద్.

మారు మాట్లాడకుండా సంతకం చేసి ఇచ్చారు కాగితాలు వాసు, రోజా. అవితీసుకొని జేబులో పెట్టుకొన్నాడు. ప్యాంట్ జేబులోంచి రెండు నెక్లెసులుతీసి అందించాడు. అందుకొని జేబులో పెట్టుకున్నాడు వాసు.

"రేపు రాత్రికి క్రొత్త వీలునామా తయారు చేయిస్తాను. ఎల్లుండి నీ దగ్గరిస్తాను. దాన్ని తీసుకొని వెళ్ళి లాకర్ తెరచి పాతది తీసుకుని క్రొత్తది అందులో పెట్టేయ్యి." అన్నాడు ప్రసాద్.

"అలాగే!" అంటూ వాసు లేచాడు.

రోజా కూర్చునేవుండిపోయింది. ప్రసాద్ తనగది కేసి వెళ్ళి పోయాడు.

6

అనుకున్న ప్రకారం, దొంగ వీలునామా తయారుచేసి, రాజాగారి సంతకంతోపాటు, వకీలు, డాక్టరు, సాకుల సంతకాలుకూడా

ష్యూరీ చేయించారు. వాసు దాన్ని తీసికెళ్లి లాకర్ తెరచి పాత వీలునామా స్థానంలో పెట్టాడు. లాకర్ మూసి వచ్చేశాడు

ఇంటికొచ్చి పాత వీలునామా పూర్తిగా చదివాక మతి పోయింది. అందులో ప్రసాద్‌కు రెండు లక్షల రూపాయల మొత్తం ముట్టాలని రాజాగారు వ్రాశారు. బహుశా ఆ విషయం అతనికి తెలిసి వుండదనుకున్నారు. రోజాకు ఆనందంగావుంది.

పాతిక లక్షలు.

అంత డబ్బుకు తను అధికారిగావున్న విషయం గుర్తొచ్చి శరీరం మోఘాల్లో తేలసాగింది. యథా ప్రకారం రాజాగారికి సేవలు చెయ్యసాగింది. ఆయనకాలు బాగయింది. తిరగడం మొదలెట్టాడు. రోజా పైన ఆయనకు ప్రేమానురాగాలు ఏర్పడ్డాయి. ఆమెనుగురించయినా వాసుకు కొంత డబ్బు ఇవ్వా అన్న ఆలోచన మొదలయింది.

ప్రసాద్‌ను పిలిచాడు. అతనువచ్చి కూర్చున్నాడు. తన ఆలో చన అతనికి చెప్పి, "నువ్వు మన లాయర్ను, డాక్టరును రేపు రాత్రికి రమ్మనిచెప్పు. ఈ లోగా బ్యాంక్‌కు వెళ్లి లాకర్‌లో నేను ఇంతకు ముందు రాయించి వుంచిన వీలునామా తీసు కురా. ఉదయం దాని తాళం, మేనేజర్‌కు ఉత్తరం, రాసిస్తాను. సరేనా?"

ప్రసాద్‌కు చెమ్మటలు క్రమ్మాయి. అనుకోని విపరీతం ఎదురయినందుకు వొణికి పోయాడు.

ఏం మాట్లాడలేక "సరే!" అన్నాడు.

ఆ రాత్రికి ముగ్గురూ క్వాలిటీలో కలిశారు. రాజాగారు చెప్పిందీ, ఆయనేం చేయదలచుకొందీ చెప్పాడు ప్రసాద్.

"విని వాళ్లుకూడా ఆశ్చర్య పోయారు.

"ఇప్పుడేంచేదాం?" అడిగింది రోజా.

"గుట్టుగా ఆ పాత వీల్లు ఆయన మొహాన పడేద్దాం! మార్చి ఇచ్చాక, మనకుఅనుకూలంగా, లాభకరంగా వుంటే దాన్ని లాకరులో పెడదాం! లేకుంటే ఫోర్జరీ చేసిందే ఉంచుదాం" అన్నాడు ప్రసాద్.

"పాత విల్లు చించేశాను!" అన్నాడు వాసు.

"నిజంగానా?" అడిగాడు ప్రసాద్.

"ఆఁ! దాంతో పని వుంటుందను కోలేదు!" అన్నాడు వాసు.

"అయితే మన ఆటకట్టే!" నిరాశగా వెనక్కి వాలిపోయాడు.

"ప్రసాద్! విల్లు మార్చినంత మాత్రాన మనకువచ్చిందేమీ లేదు. ఆయన తదనంతరంగాని మనకు డబ్బురాదు. రాజా గారి ఆరోగ్యం బాగుంది. మరో పదేళ్ళు గట్టిగా బ్రతుకుతాడు. అంతదాకా ఇలా దరిద్రంలో జీవించడం అనవసరం. పైపెచ్చు మన నెత్తిపైకీ క్రొత్త ప్రమాదం కూడా వచ్చింది. ఏ గొడవా లేకుండా, వుండాలంటే నాకు ఒకటేమార్గం కనుపిస్తోంది!" అన్నాడు వాసు.

"ఏమిటది?"

"రాజాగార్ని ఈ లోకంనుండి వెంటనే పంపించివెయ్యడం దాంతో ఫోర్జరీ చేసిన వీలునామా ఆయన జూడలేదు. ఆయన చస్తాడు కనుక, ఆస్తి వెంటనే మనచేతికొస్తుంది."

"ప్లాను చాలా బాగుంది!" అంది రోజా.

"అయితే ఆలస్యం ఎందుకు అమలు జరపండి!" అన్నాడు ప్రసాద్.

"నాన్సెన్స్! ఇంతదాకా అంతా నేనే చేశాను. ఈపని నువ్వు చెయ్యాలి. మా కొచ్చే వాటాలో సగం తీసుకునేవాడివి నువ్వు. నువ్వూ కొంత రిస్కు తీసుకోవడం న్యాయం, అవసరం! అన్నాడు వాసు.

సప్లిమెంట్ పోటీ-8

11,12,13,14,15 అంకెలను తీసుకొని, మీకు నచ్చిన వరుస క్రమంలో, ఈ క్రింది గళ్ళలో పూరించండి, మీ జవాబులను ఒక పోస్టుకార్డు సైజు తెల్లకాగితంపై వ్రాసి, దానితో 75 పైసల పోస్టలు స్టాంపులు జతపరచి, ఈ నెల 30 వ తేదీలోగా మాకు చేర్చాలి.

మా ఆఫీసులో సీలువేసిన జవాబుతో సరిపోలిన జవాబుకు ఒక ఏడాది పత్రిక లేదా సప్లిమెంట్ ఉచితంగా పంపుతాం. ఈ పోటీలో అందరూ పాల్గొనవచ్చును.

ఒక్కొక్కరు 3 కూపన్లకు మించి పంపకూడదు. ప్రతి కూపనుకు 75 పైసల పోస్టలు స్టాంపులు పంపాలి. ఫలితాలు జులై 75 నెల మాస పత్రికలో చూడండి.

ముఖచిత్ర వాఖ్యల పోటీ

ఈ నెల "సప్లిమెంట్" ముఖ చిత్రాలు పరిశీలించండి. రెండింటికి సంబంధం ఉండేటట్లుగా ఒక్క మాటలోగాని, చిన్న వాక్యంలోగాని, చక్కటి వ్యాఖ్యలు ఒక పోస్టుకార్డు సైజు తెల్ల కాగితంపై వ్రాసి, ఈ నెల 10 వ తేది లోపల మాకు చేరేటట్లు పంపండి. ఒక్కొక్కరు ఎన్ని వ్యాఖ్యలైనా పంపవచ్చు.

మాకు వచ్చినవ్యాఖ్యలలో అత్యుత్తమమైన వ్యాఖ్యకు రు. 20/- లు నగదు బహుమతి పంపుతాము.

దీనిలో "హోమ్‌డెలివరీ" సభ్యులు మాత్రమే పాల్గొనాలి. సభ్యులు కానివారు తమ సభ్యత్వ రుసుము పంపుతూ వ్యాఖ్యలు పంపవచ్చును. ఫలితాలు వచ్చే నెల మాస పత్రికలో ప్రచురించ బడతాయి.

—ఎడిటర్.

"రాజాగార్ని నేను హత్య చెయ్యడమా?" ఆశ్చర్య పోత
అడిగాడు ప్రసాద్.

"ఆఁ! నువ్వే హత్యచెయ్యాలి. అలా చెయ్యకుంటే ను
వీలునామా ఎలా ఫోర్జరీచేయించింది, మమ్మల్ని ఎలా వ
పెట్టిందీ, కోర్టులో ఇద్దరం బోనెక్కి సాక్ష్యం చెప్పుత
అప్పుడు నీకు 'అజన్మ ఖైదు తప్పదు. అది తప్పిం
కోనేందుకు నీ కున్న మార్గ మల్లా మేము చెప్పి నట్లు చెం
డమే! ఆలోచించు." అన్నాడు వాసు.

రో... కళ్ళు ఆనందంతో మెరిశాయి.

"రాజాగార్ని హత్యచెయ్యడం అసాధ్యం. ఒకవేళ చేసి
ముందు నన్నే అనుమానిస్తారు?" అన్నాడు ప్రసాద్.

"ఎందుకు?"

"ఆయనకు దగ్గరగా వుండేది నేను కాబట్టి."

"అంతమాత్రాన ఎవ్వరూ అనుమానించరు. అదే మే
చేస్తె, ఆస్తిలో వాటా మాకు వస్తుందిగాబట్టి, దానికోస
మేము ఆయన్ను హత్య చేశామనుకుంటారు. రేపు మధ్యాహ్న
లోగా ఆయన్ను నువ్వే చంపాలి. అలాచంపలేకుంటే
నష్టం."

ప్రసాద్ మౌనంగా కూర్చున్నాడు.

తను ఎంతో తెలివిగా పథకం వేశాననుకున్నాడు. చివర
వాసు, తన పథకం అడ్డుపెట్టి తననే బలిపశువుగా మారుస
న్నాడు. అతని చరిత్ర తెలిసికోక తను అజాగ్రత్తగా వుండట
తప్పయిపోయిందని చింతించాడు. పాత వీలునామా తనుముం
జాగ్రత్తపడి చేజిక్కించుకొనివుంటే, వాళ్ళు తన్ను ఇ
బెదరించడానికి అవకాశం లేకపోయేది. ఏ విధమైన అనుమా

ఎవ్వరికీ రాకుండా, లేకుండా, పని జరిగిపోయేది. అక్కడే తను పొరపాటు పడ్డటు అర్థమయింది.

"ఆలోచించి ప్రయోజనంలేదు. నేనూ, రోజా ఈ రాత్రి నుండి రేపు మధ్యాహ్నందాకా ఈ వూర్లో వుండకుండా పోద ంచుకున్నాం. బలమైన సాక్ష్యం ఏర్పాటు చేసు కుంటాం. ఈ లోగా నువ్వు పని పూర్తి చేసుకో. రేపు సాయంత్రానికి వస్తాం క్కడకు. ఆ తర్వాత కలుసు కుందాం!" అన్నాడు వాసు.

"ఏం చెయ్యాలో చెప్పారు. బాగుంది. ఎలా చెయ్యాలో ూడా చెప్పండి." అడిగాడు ప్రసాద్.

"ఆ మాత్రం తెలీని అమాయకుడివిగావు నువ్వు. అంది" రోజా.

"ఇంతకుముందు మీకు నేను సలహా చెప్పాను. ఇప్పుడు ూరు నాకు చెప్పండి." అడిగాడు మళ్ళీ ఆవేదనతో

"అయితే ఒక పనిచెయ్యి. రాజాగారు మత్తుగా నిద్ర పోయేందుకు వీలుగా స్లీపింగ్ టాబ్లెట్స్ రెండు ఎక్కువగా వేసిఇవ్వు మందులో. ఆ తర్వాత రివాల్వరుతో కాల్చి చంపెయ్యి. ఆయన బెడ్రూం కిటికీ తలుపులు తెరచిపెట్టు. ఆ గదిలోవున్న సామాన్లు చెల్లా చెదురు చేసివుంచు. ఎవరో దొంగలే హత్య చేసుంటారని అనుకుంటారు." అన్నాడు వాసు.

"ప్లాను బాగుంది. కానీ రివాల్వరు నాదగ్గర లేదు!"

"నాదగ్గరుంది. ఇస్తాను. తీసుకెళ్ళు."

"థాంక్స్. రాత్రికి రోజా వస్తుందా, రాదా?"

"రాదు!"

"అయితే రివాల్వరు ఇక్కడేవుంచిపొండి. నేను ఏదో టయి ములో వచ్చి తీసుకొంటాను. అప్పలమ్మ ఎటూ వుంటుందిగా?"

"ఆఁ! వుంటుంది." అందిరోజా.

"అయితే నేను వస్తాను." అన్నాడు ప్రసాద్.

"మేము ప్రయాణమై పోవాలి!" అంటూ లేచారు ఇద్దరు.

7

"ఏమిటి అర్జంటుగా రమ్మన్నారు?" వచ్చి కూర్చుంటూ అడిగారు సిటీ బ్యాంక్ ఏజెంట్ కులకర్ణి.

"నేనే రావాలనుకున్నాను. కానీ ఒంట్లో ఓపిక లేకపోయింది అందుకే ఫోన్‌చేశాను. మీ బ్యాంక్‌లో నా లాకర్ వుంది గుర్తుందిగా!"

"ఆc! ఆc!"

"దాన్ని తెరచేందుకు ఉయోగించే రెండు తాళం చెవుల్లో ఒకటి నా దగ్గరుంది. రెండోది మీ దగ్గరుంది. ఇందాకా తాళాలు చూస్తుంటే చేతికేదో మైనంలా అంటుకుంది. గమనించి చూశాను. ఆ లాకర్ తాళం నిండా మైనంవుంది." అన్నాడు రాజాగారు.

"అలాగా? ఎవరు పూశారు?"

"పూయటంకాదు! ఎవరో నా లాకర్ దొంగతనంగా తెరవాలని ప్రయత్నం చేస్తున్నట్లుంది. అందుకే తాళం నమూనా మైనంలో తీసుకున్నారు. అలాంటి తాళం చేయించడం పెద్ద పనికాదు." అన్నాడు రాజాగారు.

"దాంతో ఏమవుతుంది? రెండో లాళం బ్యాంక్‌లో వుందిగా." అడిగాడు కులకర్ణి.

అందుకే మిమ్మల్ని రమ్మంది. ఆ తాళం ఈ పాటికి దొంగిలించడమో లేక ఇంకాదాని నమూనాను మైనంలో తీసుకోవడమో జరిగి వుండాలి.

"ఇంపాజిబుల్. నా దగ్గర పని చేసే వాళ్ళు చాలా నమ్మకస్తులు. అలాంటివి జరగడం అసంభవం." అన్నాడు కులకర్ణి.

"మంచిదే! కానీ మీరు జాగ్రత్తగావుంటారని చెప్తున్నాను. మీరు వెళ్లగానే ఆ తాళం తెప్పించి చూడండి. మీరేం గమనించింది దయచేసి డిటెక్టివ్ సుధాకర్‌కు ఫోన్‌చేసిచెప్పండి. ఈ గొడవంతా ఆయనకు అప్పగించాను. తర్వాత రేపు మా మేనేజర్ ప్రసాద్ బ్యాంక్‌కు వస్తాడు. లాకర్‌లోంచి నేను దాచి వుంచిన వీలునామా తెమ్మన్నాను. లాకర్ తెరచేప్పుడు, దయ చేసి మీరు అక్కడే వుండండి." అన్నాడు రాజా.

"అలాగే! మీరు నిశ్చితంగా వుండండి. వస్తాను." అంటూ లేచాడు కులకర్ణి.

ఆయన వెళ్లిపోయాక రాజాగారు ఆలోచిస్తూ కూర్చున్నారు. అతనికి ఆ రోజా రాత్రి రోజా చెప్పిన తోటమాలి మూర్ఛ విషయం, వాడి కిచ్చేందుకు తను తాళాలు పట్టుకు వెళ్లడం గుర్తొచ్చింది.

చేతి కర్ర సాయంతో క్రిందకుదిగి, తోటమాలి గుడిసె కేసి నడిచాడు. మొక్కలకు పాదులుచేస్తున్న మాలి రాజాగార్ని చూసి పరుగెత్తుకొచ్చాడు. మూర్ఛ విషయం అడిగాడు. వాడు నవ్వి తనకుగాదు సరికదా, తన వంశంలో ఏడుతరాలు అటూ ఇటూ కూడ అలాంటి రోగం లేదని చెప్పాడు.

విని విస్తుపోయాడు. మెల్లగా లోనికొచ్చి హాల్లో కూర్చు న్నారు. వాసువాటాఅడిగిన ఇరవై నాలుగు గంటల్లో తనుకూడ మెట్లపై నుండి జారిపడటం, రోజా సేవలు చేసేందుకురావడం లాకర్‌తాళం దొంగలించడం, వాటికయి అవే జరిగిన సంఘట నలుగాతోచలేదు.

ప్రసాద్‌లోనికొచ్చాడు. రాజాగార్ని హాల్లో చూడగానే మతి పోయింది.

"రావోయ్! రా!" అన్నాడు.

ప్రసాద్ వచ్చి దగ్గరగా నిలబడ్డాడు.

"లాయరుగార్కి, డాక్టరుకు రేపు రమ్మని చెప్పావా?" అడిగాడు రాజాగారు.

"ఇద్దరూ ఊళ్ళో లేరటండీ. లాయరుగారు రావడానికి వారం పడుతుందట. డాక్టరుగార్కి రేపు రాను వీలుకాదట. ఏదో అర్జంటు అపరేషనుందన్నారు. అయినా అంత అర్జంటు విషయం కాదుగా. లాయరుగారు వచ్చాకే చూద్దాం." అన్నాడు ప్రసాద్.

"అనుకొన్నదేదీ అనుకొన్నట్లు జరగనంటుంది. అగొడవలు నేను చూసుకుంటాను. నువ్వు రేపు బ్యాంక్‌కివెళ్లి వస్తావుగా, మరచిపోకుండా గుర్తుచెయ్యి." అన్నాడు రాజాగారు.

"అలాగే!" అంటూ ప్రసాద్ లోనికి వెళ్ళిపోయాడు.

రాజాగారు మెట్లెక్కి పైకి వెళ్ళారు.

ఫోన్‌తీసి డాక్టరుకు రింగ్‌చేశాడు. వెంటనే పలికారు.

"రేపు మీరు ఖచ్చితంగా రావాలి. ప్రసాద్‌తో ఏదో అపరేషన్ వుందన్నరటగా?" అడిగాడు.

"లేదు! అతను నన్ను కలవలేదే!" అన్నారు.

"అలాగా! నేనే పొరపడ్డాననుకుంటాను. రేపు సాయంత్రం నాలుగింటికి రావాలి!". అన్నాడు.

"అలాగే వస్తాను!" అన్నాడు డాక్టరు.

రాజాగారు ఫోన్ పెట్టేశాడు. ప్రసాద్ ఎందుకు తనకు అలా అబద్ధం చెప్పాడు. అర్థంగాలేదు. గత వారం దినాలుగా జరిగిన సంఘటనల్లో ప్రసాద్ ప్రమేయం కూడా వుందన్న విషయం రాజాగారికి అర్థమయింది.

లాయరుకు ఫోన్‌చేశాడు. ఆయన కూడా డాక్టరు చెప్పి నట్లే చెప్పాడు.

తను సేకరించిన వివరాలు సుధాకర్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. అంతావిని ధైర్యంగా వుండమని చెప్పాడు. అంతకుముందే తనకు బ్యాంక్‌మేనేజర్ కులకర్ణి ఫోన్‌చేసి చెప్పాడనీ, వాళ్ల దగ్గరున్న లాకర్ తాళంకూడా మైనంలో ముంచినట్లు అనుమానంగా వుందని చెప్పాడన్న వైనం తెలియ పరచాడు సుధాకర్.

"నాకు భయంగావుంది ఇక్కడుండాలంటే......" అన్నాడు రాజాగారు.

"మిమ్మల్ని కాపాడేబాధ్యతనాది. కొన్ని పనులున్నాయి, ముగించుకొని వస్తాను" అంటూ ఫోన్ పెట్టేశాడు.

8

డిటెక్టివ్ సుధాకర్, వసంతను వెంటబెట్టుకుని కార్లో అరండల్‌పేట కెళ్లి, అరుణ అడ్రసు వెతుక్కుంటూ తిరిగాడు. ఆమె ఇంట్లోనేవుంది.

సుధాకర్, వసంతలనుచూసి భయభ్రాంతురాలైంది.

"ఏంకావాలి?"

"ధరణికోట రాజా గజపతిరావుగారి లాకర్‌తాళం ఎవరికిచ్చావ్. అది ఇచ్చినందుకు అతను నీకేమిచ్చాడు." అడిగాడు సూటిగా.

"నాకేం తెలీదు. నేను అటువంటి పనులుచేసేదాన్నిగాదు!" అంది.

"ఆ తాళానికున్న మైనంపైన నీ వేలిముద్రలు అచ్చు గుద్దినట్లు పడున్నాయి. కులకర్ణిగారికి తెలిసిపోయింది. నిజం చెప్పావంటే, ఒకహత్యతప్పించిన దానివవుతావ్. ఉద్యోగంలోంచి తీసివెయ్యడంతోబాటు జైలుకు పంపుతానన్నాడు నిన్ను మీ మేనేజర్. కనీసం ఆ రెండోది జరగకుండా చూస్తాను."

అన్నాడు సుధాకర్.

జరిగింది వివరంగా చెప్పింది. అరుణ

"అతనెక్కడుంటాడో చెప్పాడా?"

"లేదు!"

"అతన్ని చూస్తే గుర్తు పట్టగలవా?"

"సులభంగా!"

"ఈ ఫోటో చూచి అతనవునోకాదో చెప్పు." అంటు పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసి చూపించాడు.

"అతనే!" అంది.

"ఇతను పేరుపడ్డ గజదొంగ. మద్రాసులోవుంటాడు ఈ మధ్యనే దిగినట్లున్నాడు. ఇతనిపైన చాలా కేసులున్నాయి. పోలీసులుఇతనికోసంవెతుకుతున్నారు." అన్నాడు సుధాకర్.

"ఈ గొడవలు నాకు తెలీదుసార్!" అంది భయంగా అరుణ.

ఆమెను వెంటబెట్టుకొని కారెక్కారు. కొంతదూరం పోయాక వసంతకు రెండు చిన్నపనులుచెప్పి పురమాయించాడు చిన్నగా తను బ్యాంక్‌కు వెళ్లాడు.

లాకర్ తెరపించాడు. అందులో వుండవలసిన వాటిలో ఏవేవి మాయమయిందీ చూడాలన్న ఉద్దేశ్యంతో. అన్నీ వున్నాయి. వీలునామా సీల్‌చేసిన కవరు తెరచారు. దాన్నిచదివారు. తిరిగి కవర్లో పెట్టి లాకర్లో పడేసి తాళాలు వేయించాడు సుధాకర్.

9

వసంత రాజాగారి బంగళాకు వెళ్ళింది. ప్రసాద్‌ను రోజా గురించి అడిగింది. తను రోజాకు ప్రాణ స్నేహితురాలనని

ప్పింది. అతనిద్వారా ఆమె ఇంటి అడ్రసు సంపాదించింది. న్నగా ఆ అడ్రసుకు వెళ్లింది.

అప్పలమ్మ ఎదురొచ్చి "ఎవరమ్మా!" అడిగింది.

"రోజా ఫ్రెండ్‌ను. చిన్నప్పుడు కలిసి తిరిగాం. బతి ందుకు దారిలేక చస్తున్నాను. ఇక్కడికి రమ్మని రాసింది. చ్చాను. ఎటు పోయింది?" అడిగింది వసంత.

"ఏదో ఊరెళ్లింది. రేపొస్తుంది. కావాలంటే ఇక్కడుండు. పిల్లను స్వంత కూతురిలా చూసి, వ్యాపారం చేయించి, లోటూ లేకుండా చూశాను. కావాలంటే నీకూ సాయం స్తాను." అంది అప్పలమ్మ.

"ఆ మాటే రాసింది రోజా! అందుకనే వచ్చాను. రేప ్నుంచి ప్రారంభిస్తాను. ఇవాళ కాస్త విశ్రాంతి తీసు ంటాను." అంది వసంత.

"అలాగే!" అంది అప్పలమ్మ మురిసిపోతూ.

వసంత రోజా రూముకు వెళ్లిపోయింది. తలుపులు వేసుకుని వంతా వెతికింది. రాజాగారు వ్రాసిన వీలునామా, దాంతో టు మద్రాస్‌నుండి వాసుపేరుమీదటి రోజాకు వచ్చిన రెండు ంజీల ఉత్తరం దొరికాయి. ఆ రెండు మడచి జాకెట్టులో చుకుంది.

బాగా చీకటి పడ్డాక అప్పలమ్మను ఏమార్చి వెలుపల ంది. చిన్నగా సుధాకర్ దగ్గరకు వెళ్లి తను సేకరించిన గితాలు అందించింది. వాట్ని చదివి విస్తుపోయాడు.

"రాజాగారి అసలు మేనల్లుడు, వాసు ముటాకు చిక్కి ందీగా వున్నాడు. చదివావా?" అడిగాడు సుధాకర్.

"ఆఁ! చదివాను."

"వాసు, రోజా మాయమైనారు. అంటే ఈ రాత్రికి

రాజాగార్ని హత్యచేసేందుకు ఏర్పాట్లు చేసివుండాలి. ఆ నేరం తమపైన రాకుండా ఇద్దరూ ఎటో వెళ్లిపోయారు. ఇకపోతే మిగిలింది ప్రసాద్. బహుశా అతన్నే ఇందుకు నియోగించి వుంటారు. మనం అతన్ని వెంటాడితేచాలు. రాజాగార్ని కాపాడిన వాళ్లమవుతాం'' అన్నాడు సుధాకర్.

''కరెక్ట్! లాయరుగారు, డాక్టరుగారు ఊర్లో వున్నా లేరని అతనే అబద్ధాలు చెప్పాడు. వీలునామాలు మార్చిన విషయం అతనికి తెలుసు. ఆ రహస్యం బైటపడకుండా వుండేందుకే అలా చెప్పాడు. పాత వీలునామా దాచి, ప్రసాద్‌ను భయపెట్టి హత్యకు పురికొల్పి వుండాలి వాసు.'' అంది సుధాకర్.

''నీ తెలివి తేటలు అమోఘం!'' అన్నాడు సుధాకర్,

ఇద్దరూ మారు వేషాల్లో వెలుపలికి వెళ్ళారు.

అప్పలమ్మ దగ్గర రివాల్వరు తీసుకొని, బయలు దేరిన ప్రసాద్‌ను సుధాకర్ అనుసరించి బంగళా చేరాడు. రాజాగార్ని వేరేగదిలో పడుకోమని, తను మంచంపైన రెండుదిండ్లు పెట్టి పైన దుప్పటి పరచి వుంచమని, ముందే చెప్పి వుంచాడు సుధాకర్.

రాత్రి పన్నెండు గంటలయింది. ప్రసాద్ గదిలోనుండి వెలుపలకు వచ్చాడు. మెల్లగా మేడ మెట్లెక్కాడు. అతని వెనునే చీకట్లో మరో ఆకారం నీడలా కదలివెళ్ళడం అతడు గమనించలేదు.

రాజాగారి గది తలుపులు తెరచాడు. మంచందగ్గరకువచ్చి రివాల్వరుతో రెండుసార్లు కాల్చాడు.

ఆ గదిలో మెరుపులు మెరిశాయి. ఉరుములు ఉరిమినట్లు ధన్‌ధన్‌మని శబ్దమైంది.

టక్కున లైటు వెలిగింది.

గాభరాగా వెనక్కి తిరిగాడు. అంతలోనే రివాల్వరు పట్టు కున్న కుడిచెయ్యిపైన బలంగా ఎవరిదో చెయ్యిపడింది. ఎదురుగా ఆరడుగుల ఆజానుబాహు విగ్రహం కనుపించింది. రాజాగారు వెలుపల్నించి వచ్చాడు.

"సుధాకర్‌గారూ! నా ప్రాణాలు కాపాడారు!" అన్నాడు లోనికొచ్చి రాజాగారు.

"ఇంటి దొంగల్ని ఈశ్వరుడు కూడా పట్టలేడు." ప్రసాద్‌కు డబ్బుపిచ్చి పట్టింది. దాన్ని గజదొంగ వాసు, అతని ప్రియురాలు రోజా తమ స్వార్థంకోసం వాడుకుందామనుకున్నారు. మీ అసలు మేనల్లుడు మద్రాసులో వాసు ముటాచేతిలో వున్నాడు. అతనికాగితాలు దొంగలించి తెచ్చి, మిమ్మల్ని మోసం చేద్దామనుకున్నారు. మీరు కాస్త తెలివిగా వుండడంతోవాళ్ల ప్లాను బ్రద్దలైంది." అన్నాడు సుధాకర్.

"వాసు, రోజా లేమైనారు?"

"వాళ్ల గురించి ప్రతి పోలీస్‌తిరుగు తున్నాడు. ఈ పాటికి రెండు పిట్టలూచిక్కి వుండాలి! లేకున్నా మరో గంటమించదు, వాళ్లను అరెస్టు చేసేందుకు" చెప్పాడు సుధాకర్, ప్రసాద్‌కాళ్లు, చేతులు బందిస్తూ.

– అయిపోయింది –